ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 14.04.2026 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఏ రాష్ట్రానికి ఎలాంటి అన్యాయం జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

2. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు.

3. అభివృద్ధి, సంక్షేమాలను సమాంతరంగా అమలు చేస్తూ రాష్ట్ర సమగ్ర ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

4. చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లుకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

---------------------------

**కిషన్ రెడ్డి**

దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన వల్ల ఏ రాష్ట్రానికి ఎలాంటి అన్యాయం జరగదని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలన్నదే కేంద్ర ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తున్న హైబ్రిడ్ నమూనా ఆమోదయోగ్యం కాదని ఆయన అన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియపై దక్షిణాది రాష్ట్రాలు వెలుబుచ్చుతున్న అభిప్రాయాలు అర్థరహితమైనవని ఆయన అన్నారు.

నియోజకవర్గాల పునర్ విభజన ప్రక్రియకు అన్ని రాష్ట్రాలు సహకరించారని ఆయన విజ్ఞప్తి చేశారు.

డెస్క్

-----------------------------------

**ముఖ్యమంత్రి**

నియోజకవర్గాల పునర్ విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ పాటించినందుకు డీలిమిటేషన్ లో దక్షిణాది రాష్ట్రాల్లోని మహిళలు, ఎస్సీ, ఎస్టీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన అన్నారు. 50 శాతం జనాభా, మరో 50 శాతం GSDP ఆధారంగా హైబ్రిడ్ మోడల్ లో డీ లిమిటేషన్ చేపట్టాలని ఆయన ప్రతిపాదించారు. మహిళా రిజర్వేషన్ల నెపంతో దక్షిణాది రాష్ట్రాల కోటాను తగ్గించవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

డెస్క్

---------------------------------

**పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

అభివృద్ధి, సంక్షేమాలను సమాంతరంగా అమలు చేస్తూ రాష్ట్ర సమగ్ర ప్రగతికి ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు సత్తుపల్లి నియోజకవర్గంలోని చెన్నూరులో సుమారు 200 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుచేస్తోందని అన్నారు. యంగ్ ఇండియా పాఠశాలల ద్వారా ప్రతి పాఠశాలలో సుమారు 2500 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ప్రణాళికలు రూపొందించామని ఆయన అన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్యా అవకాశాలు కల్పించడం లక్ష్యమన్నారు.

**పీటీసీ - ఖమ్మం**

-----------------------------

**అగ్ని ప్రమాద సూచనలు**

అగ్ని ప్రమాద నివారణ, ప్రాణరక్షణ చర్యలను మరింతగా బలోపేతం చేయడానికి 1999 ఫైర్ సర్వీసెస్ చట్టాన్ని సవరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముసాయిదాను సిద్ధం చేసింది. అగ్నిమాపక నియంత్రణ విధానాలను వాటి అమలు వ్యవస్థలను పటిష్టం చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అగ్నిప్రమాదల నివారణకు వినియోగించడం ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా తగిన ప్రణాళికలు రూపొందించడంపై ఈ ముసాయిదా తయారు చేశారు. దీనికి సంబంధించిన మిగతా వివరాలను సంబంధిత శాఖ వెబ్ సైట్లో పొందుపరిచామని, ప్రజలు తమ అభిప్రాయాలను, సూచనలను మే 13వ తేదీలోగా తెలియజేయాలని పేర్కొంది.

**డెస్క్**

------------------------------

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్ల కోసం ఈనెల 16న పార్లమెంట్ లో ప్రవేశపెట్టే మహిళా బిల్లుకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతు అందిస్తుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా తిప్పర్తిలో ఆయన ఈరోజు దాదాపు 10కోట్ల రూపాయల విలువైన పలు  అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు..  ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అవసరమని, దీన్ని గుర్తించే గతంలో తమ యూపీఏ ప్రభుత్వ హయాంలో 2సార్లు మహిళా బిల్లు ప్రవేశపెట్టామని ఆయన గుర్తు చేశారు.

**బైట్ - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**పీటీసీ - నల్గొండ**

-------------------------------

**శ్రీధర్ బాబు**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన స్ఫూర్తికి అనుగణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగుస్తోందని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. అంబేడ్కర్ కేవలం బడుగు బలహీన వర్గాలకు, దళితులకు సంబంధించిన వ్యక్తి కాదని, ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన శక్తివంతమైన జాతీయ నాయకుడని ఆయన అన్నారు. ఈరోజు పెద్దపల్లి జిల్లా మంథనిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మంథనిలో పోటీ పరీక్షలకు సన్నధమయ్యే అభ్యర్థుల కోసం అంబేడ్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేస్తామన్నారు.

**పీటీసీ – పెద్దపల్లి**

-------------------------------------

**వివేక్ వెంకటస్వామి**

భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా సమానత్వం, స్వేచ్ఛ, న్యాయంపై ఆధారపడిన రాజ్యాంగాన్ని రూపొందించి భారతీయులకు హక్కులు కల్పించిన మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈరోజు మంచిర్యాల జిల్లా చెన్నూరులో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

**పీటీసీ – మంచిర్యాల**

----------------------------------

**అంబేడ్కర్ జయంతి**

భారత రాజ్యాంగ నిర్మాతగా సంఘ సంస్కర్తగా, ఆర్థిక వేత్తగా సామాజిక న్యాయ యోధుడిగా డాక్టర్ బీఆర్ అంబేడ్తర్ చిరస్మరనీయుడని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. ఈరోజు గద్వాలలో అంబేద్కర్ జయంతి సందర్బంగా అంబేడ్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఎస్పీ టి. శ్రీనివాస రావు పాల్గొన్నారు.

అలాగే నిర్మల్ లో మినీ ట్యాంక్ బండ్ సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి కలెక్టర్ అభిలాష అబినవ్ పుష్పమాలిక వేసి నివాళులర్పించారు. దేశం గర్వించదగ్గ మేధావి అంబేడ్కర్ అని కలెక్టర్ పేర్కొన్నారు.

దేశంలోని కుల వివక్షకు వ్యతిరేకంగా మహిళలు, కార్మికుల కోసం అనేక విదాలుగా పోరాడిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్క్ అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఈరోజు కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

దళితులకు విద్యా హక్కులు ఆత్మ గౌరవం కల్పించడంలో అంబేడ్కర్ కృషి మరువలేనిదని సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందలాల్ అన్నారు. ఈ రోజు అంబేడ్కర్ జయంతి సందర్బంగా ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**పీటీసీ - జోగులాంబ గద్వాల, నిర్మల్, కరీంనగర్, సూర్యాపేట**

--------------------------------

**పొన్నం**

ఆర్టీసీ ఉద్యోగులు తమ సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. సంస్థ పరిరక్షణ,, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ విషయంలో నిర్ణయం తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల అంసాలు ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయని దీనిపై ఇప్పటికే ఒక కమిటీ పని చేస్తోందని ఆయన తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ అమలులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎలాంటి డీఏ బకాయిలు లేవని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులకు పీఆర్సీ అంశం కూడా ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు.

**డెస్క్**

-----------------------------------

**డీజీపీ శివధర్ రెడ్డి**

రోడ్డు భద్రతా నియమాలను సక్రమంగా పాటిస్తూ.. ప్రమాదాలను నివారించుకుని ప్రాణాలను రక్షించుకోవాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల

కార్యాచరణలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చంద్రాయన్ పల్లి గ్రామం వద్ద వీడియో సంఘటన గుర్తింపు వ్యవస్థ-VIDS ను ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.... చలాన్ల నుంచి తప్పించుకోవడానికి కాకుండా, ప్రాణ రక్షణ కోసం స్ట్రాప్‌ను బిగించి హెల్మెట్లను ధరించాలని, జాతీయ రహదారిపై డిఫెన్స్ & డిస్టెన్స్ డ్రైవింగ్ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు.

**బైట్ - డీజీపీ శివధర్ రెడ్డి**

**పీటీసీ – నిజామాబాద్**

---------------------------------

**దివ్యాంగుల పింఛన్లు**

రాష్ట్రంలోని దివ్యాంగులకు కొత్తగా లక్ష మందికి పింఛన్లు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య వెల్లడించారు. 40 శాతం వైకల్యం ఉన్నవారికి దివ్యాంగులకు అవసరమైన అడ్వాన్స్డ్ పరికరాలను ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే దివ్యాంగులకు తొలివిడతలో 4500 ఇందిరమ్మ ఇళ్ళను, 2వేల స్కూటీలను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

**డెస్క్**

---------------------------------